చిన్నకథ

"సరూ!....సరూ!!...." అంటూ పిలిచాడు సూర్యం—అప్పుడే ఇంట్లో అడుగు పెడుతూ.

లోపల ఉన్న సరోజ ఆ కేక విని వినటంతోనే ఇవాళ సూర్యం చాలా హుషారుగా ఉన్నాడని గ్రహించి "ఏమండీ! పిలిచారా!" అంటూ ఎదురు వచ్చింది.

అప్పటికి సూర్యం హాల్లోకి వచ్చేసి, కోటు వంకీకి తగిలిస్తున్నాడు. ఏదో కులాసాలో ఈల పాట పాడుతున్న సూర్యానికి లోపలినించే అప్పు సరోజ మాట పూర్తిగా వినిపించలేదు. అందు చేత ఇంకా తన దోరణిలో ఉండిపోయాడు.

తనని అంత హుషారుగా పిలిచి తీరా తను వచ్చాక పలకరించకపోవటం నిజానికి సరోజకి బాధ కలిగించినా గాని, అంతమాత్రానికే తను కోపపడినట్లయితే అతను చాలా ఖులాసాగావున్న ఆ సమయంలో తనకి రాన్నైయున్న బహుమానం రాకపోవచ్చునని భయంతో తనకి కలిగిన బాధని అణుచుకుని మరోమాటు పిలిచింది.

"పిలిచారా!...." అని ముఖావంగా.

"ఆ! వచ్చావా!—సరూ!..వెరీగుడ్! ఇవాళ నాకు చాలా మంచిరోజు...ఎంత మంచో తెలుసునా?.. నాకు చాలా మంచిదే!...అంటే—'డ్రామాంచి' రోజన్న మాట..." అన్నాడు.

ఆ మాట అంటూండగా అతనిలో కొట్టొచ్చి నట్టు కనిపిస్తున్న ఉల్లాసం, సంతోషం చూసిన సరోజకి తనకి కూడా ఆ రోజు చాలా మంచిదే! ఏని తెలుసుకునేందుకు ఎంతోసేపు పట్టలేదు.

"ఏమిటో—అంత మంచి!...." అంది.

"అవును నేను ప్రొద్దుటే అనుకున్నానులే!... ఆ సూచనలు నాకు అప్పటినుంచీ కనిపిస్తున్నాయి. అప్పుడే అనిపించింది ఇవాళ చిరకాలం ఒక గొప్ప విషయం అనుభవంలోకి వస్తుందని..ఒక గొప్ప అదృష్టం వచ్చి తీరుతుందని.....అందుకే నేనంటూంటాను. ఏ రోజు కా రోజు ప్రొద్దుట ఆ రోజుని గురించిన మంచి చెడ్డలు స్పష్టంగా మనకి తెలుస్తాయని.... నువ్వేమో అల్లాంటి గోరీలు ఉండడంటావాయె!.... అయినా నీకేం తెలీదు!....నీకు నాలాంత అనుభవంలేదీ? పోనీలేదుకు?...." అంటూ తన వూహల్లోనే విహరిస్తున్నాడు సూర్యం—సరిగా జవాబివ్వకుండానే...

"అతే మీ దోరణి మీదేగాని -నా మాట ఏమిటి?... అసలు సంగతేమిటండీ?" అంది.

సూర్యం తేరుకున్నాడు. "ఓ! ... ది చెప్పాలంటే చాలా ఉంది!....ఇలా తెమలుతుం దనుకుంటూన్నానా వివరంగానే చెప్పండి..." అంటూ అంగానే అడిగింది సరోజ.

"చెప్తాను—మరి—ముందర. కాసిని కాఫీ తెగా పోయించు...."

"పాడ్రె...! ఇంత పాడాయుక్తి చేసి చివరికి నా?...."

"అలా కాదు...చెప్తానుగా!..."

"సరే! కాఫీ తెస్తా...ఇప్పుడు ఏమిటి? ... ఇవాళ నాకు చాలా మంచిరోజు...ఎంత మంచో తెలుసునా?.. నాకు చాలా మంచిదే!...అంటే—'డ్రామాంచి' రోజన్న మాట..." అన్నాడు.

ఆ మాట అంటూండగా అతనిలో కొట్టొచ్చి నట్టు కనిపిస్తున్న ఉల్లాసం, సంతోషం చూసిన సరోజకి తనకి కూడా ఆ రోజు చాలా మంచిదే! ఏని తెలుసుకునేందుకు ఎంతోసేపు పట్టలేదు.

"ఏమిటో—అంత మంచి!...." అంది.

"అవును నేను ప్రొద్దుటే అనుకున్నానులే!... ఆ సూచనలు నాకు అప్పటినుంచీ కనిపిస్తున్నాయి. అప్పుడే అనిపించింది ఇవాళ చిరకాలం ఒక గొప్ప విషయం అనుభవంలోకి వస్తుందని..ఒక గొప్ప అదృష్టం వచ్చి తీరుతుందని.....అందుకే నేనంటూంటాను. ఏ రోజు కా రోజు ప్రొద్దుట ఆ రోజుని గురించిన మంచి చెడ్డలు స్పష్టంగా మనకి తెలుస్తాయని.... నువ్వేమో అల్లాంటి గోరీలు ఉండడంటావాయె!.... అయినా నీకేం తెలీదు!....నీకు నాలాంత అనుభవంలేదీ? ...ఏందుకు?...." అంటూ తన వూహల్లోనే విహరిస్తున్నాడు సూర్యం—సరిగా జవాబివ్వకుండానే...

"అతే మీ దోరణి మీదేగాని -నా మాట ఏమిటి?... అసలు సంగతేమిటండీ?" అంది.

సూర్యం తేరుకున్నాడు. "ఓ! ... ది చెప్పాలంటే చాలా ఉంది!....ఇలా తెమలుతుం దనుకుంటూన్నానా వివరంగానే చెప్పండి..." అంటూ అంగానే అడిగింది సరోజ.

"అగారె! ఏమిటది? నేను ఇంకా ఏమీ పూర్తిగా చెప్పనే లేదు. అప్పుడే ఏమిటి ఇదంతా?" అన్నాడు సూర్యం.

"ఇంకా ఏం చెప్పాలి?...నేనంత గ్రహించ లేనను కున్నారా?మంచివారే! మీ అంత తెలివితేటలు లేకపోయినా, నాకూ కొద్దిపాటి తెలివితేటలు లేక పోలేదు...." అంది. తను కోరిన చీర ఇవాళ తనకి వస్తుందనే ధైర్యం బాగా ఆమె ముఖంలో కనిపిస్తోంది.

"నీకు తెలివితేటలు లేవని నేను అనటం లేదు....కాని నువ్వు నీ తెలివితేటలవల్ల గ్రహించిన విషయం ఏమిటా అని...." సూర్యం పరీక్షగా ఆమె ముఖంలోకి చూశాడు.

"అబ్బ! ఏం చమత్కారమండీ?.....నాకు కావలసిన కనకాంబరం చీర ఇవాళ శ్రీ వారు తేబోతున్నారని నేను గ్రహించలేననుకున్నారా?"

"ఆ!...ఆ!....ఆ!....అదేమిటి?... ఇప్పుడు చీర తెస్తానని నే నన్నానా?....'

"అయ్యో!....ఇంతలో మాటేస్తున్నారూ?... ఇప్పుడేగా అన్నారు?...."

"ఏమని?....నీకు చీరకొంటానన్నా?"

"ఊ!...'

"నేనుఅన్నానా?...ఎందుకొచ్చిన అబద్ధాలూ?

"నేనా? మీరా? అబద్ధమాడుతున్నది?.... కనకాంబరం చీర కావాలన్నావుకదా!—అని నన్ను మీరు అడగలేదూ?...."

"అంటే కొంటానన్నా అర్థం?...."

"కాదూ?—మరింకేమిటి దాని అర్థం?"

"ఊరికే అడిగాను అంతే!...."

"ఏమీ లేనప్పుడు వూరికే అడగటం ఎందుకు? అనవసరం!...."

"ఇందాకా నేను ఇంటికి వస్తూంటే ఇందిరమ్మ ఆ చీర కట్టుకుని ఎక్కడికో వెడుతోంది. అది చూస్తే నాకు నీ మాట జాపకం వచ్చి అడిగాను—అంతే!...." అని చెప్పాడు సూర్యం.

సరోజకి ఆ మాట వినేసరికి భళే కోపం వచ్చింది. "వాల్లండి! వేళాకోళాలు!" అంటూ రుస రుస లాడింది.

"వేళాకోళం కాదు. నిజంగానే!.....అంది నమ్మకం లేకపోతే ఇందిరమ్మనే అడుగు.... అప్పుడు నీకే తెలుస్తుంది....."

"అది సరేలెండి! కొనేదానికి ఇంక ఆ చీర ప్రసక్తి ఎందుకు ఇప్పుడు—అనవసరం కాక పోతేను?....." అంది కోపంగానే.

"ఓ! అదా—నీ ఆగ్రహానికి కారణం!అయితే కొనేప్పుడు దేన్నిగురించీ మనం మాట్లాడకూడదన్నమాట!...."

"ఊహూ!...."

"అయితే సరే! ఇకనుంచీ అన్నిటా అలా అటి పాటిస్తా సరే!..."అన్నాడు సూర్యం చాలా సీరియస్‌గా.

సూర్యం ఏమీ అనకా అలాగ సీరియస్‌గా అన్నాడంటే అందులో ఏదో సమాధానం ఉందని భయం, అనుమానం ఉన్నాయి సరోజకి. ముందు ముందు ఏదో ఎగవేసేటందుకు ఇప్పుడు ఇలాగ అన్నాడని ఆమెకు అనుమానం వేసింది. ఈ విషయం ఈ మధ్యన అతని ప్రవర్తన పరిశీలించగా ఆమెకు అవగాహన అయింది. అయితే అతని సుఖం ఏమిటో, ముందు ఏ విషయంలో తనని వోడించాలని సంకల్పించుకున్నాడో మాత్రం గ్రహించలేకపోయింది. ఎంతగా ప్రయత్నించినా గాని....అందుచేత తను కొంచెం ముందు జాగ్రత్తతో ప్రవర్తించటం చాలా అవసరమని గ్రహించినదై తటస్థగుణంగా నుండుకోవటానికి నిశ్చయించుకుంది సరోజ.

"అంటే, ఇవ్వ పిడుగుపడి, చియ్యనుడి బడేటంత్రత మన్నట్టుగా అన్నంటికీ అలాగే ఉంటే మని కాదు...." అన్నది ఆమె.

"అయితే ఎప్పటి కప్పుడు మీరాజ్ఞ నాలో పాటూ ఉంటూంటా ఏమిటీ?...," అని అడిగాడు.

"సరేలెండి! మీకూ చేస్తాను—" అని లోపలికి వెళ్లబోయింది సరోజ.

"మాడు నాకు కొంచెం మనుండి—ఇప్పుడే వస్తాను—" అన్నాడు.

"స్నేహమనేసా వెళ్లకుండా వచ్చేసేటికి ఇంట్లో కూడా ఉండరన్నమాట!—" అని అడిగింది.

"ఇంట్లో ఉండకపోవడం కాదు. కాస్త అర్జెంటు పని. త్వరగా పూర్తిచేసుకుని మా అన్నయ్య వచ్చే వేళకి వస్తేసుంటుడు ప్రయత్నిస్తానుగా!—"

"ఏమీ! మీ అబ్బాయి మీ కెవరు చెప్పగలరు? మీ కెంత తోస్తే అంత!—మళ్లా మర్యాదలని గురించి ఇతరులకి చెప్పమంటే బోలెడన్ని చెప్పగలరు!—" అంది మూతి అటొక రకంగా త్రిప్పుతూ.

"అప్పుడే ఆగ్రహం అవేశించిందా? భేష్! ఇది ఆడంగుల చేతిలోని బ్రహ్మాస్త్రం కదా? కాని దేవీ! నేను వెళ్లక తప్పదు నువ్వుమాత్రం శ్రద్ధగా కాఫీకాని, టీకైతే కాస్త ఘనపదార్థం కూడా తయారుచేసి సిద్ధంగా ఉండు—" అని హెచ్చరించాడు.

"అప్పుడు తమరేమో వచ్చి బాగా ఆరగిద్దురు గాని!—" అంది.

"నాకు కూడా ఇస్తానంటే నేను కాదనను కో అంటూ బయలుదేరి వెళ్లాడు.

సరోజ వంటింట్లోకి వెళ్లి వంట ప్రయత్నంలో పడింది. కాఫీ కాచి ఫ్లాస్కులో పోసి, కొంచెం టిఫిను కూడా తయారుచేసి, నుబ్బారావు తెచ్చి ఇచ్చిన కూరగాయలు తీసుకుని వంటకూడా పూర్తిచేసింది.

ఇంతలో సూర్యం శర్మ కలిసి వచ్చారు. తన భర్త, తన అన్నగారు కలిసి రావటం చూసి ఆశ్చర్య పోయిన సరోజ తన అనుమానం తీర్చుకోవటానికి "అయితే మా అల్లు ఎలాగ తెలిసిందన్నయ్యా! ఇంత త్వరగానూ? ముందు కాస్త ఇంగారు పడ్డా వేమో!—" అంది భర్త వంక చూస్తూ.

సూర్యం ఇంగారుగా శర్మ ముఖంలోకి చూశాడు. శర్మ ఇదేమీ గమనించకుండానే చాలా స్నేహితంగా జవాబిచ్చాడు. "దానికేముందమ్మా! నేను రైలు దిగేసరికి బావ స్టేషనులో సిద్ధంగా ఉన్నాడుగా!—ఇంక ఇదేముంది?—బావ రాక పోతే కష్టపడి ఉందును."

"ఏమిటి? ఈయనగారు స్టేషనుకి వచ్చారా?..."చాలా ఆశ్చర్యపోయింది సరోజ.

"అవే! ఆ పని వెంటనే అయిపోయింది. ఎలాగూ ఇంతవరకూ వచ్చాను గదా అని స్టేషనుకి వెళ్లాను—" అన్నాడు తడబడుతూ సూర్యం.

ఇంటిదగ్గర బయలుదేరక ముందు నుంచి ఎంతో స్నేహమేనుకుని, దాని ప్రకారం ప్రవర్తించి సరోజని ఏడిపించాలనుకున్నాడు. తన పథకాన్ని తనే వివరించి చెప్పాడు శర్మకి. ఇంటికి రావటం తోటే శర్మ ఏమేమి చెప్పాలో ముందుగానే వల్లె వేయించి, వప్పు చెప్పుకున్నంత పనిచేశాడు. తను ఇంతగానూ తయారయి వస్తే గుమ్మంలో అడుగు పెట్టే పెట్టడంతోటే సరోజ తను ఊహించ నటువంటి ప్రశ్న వెయ్యడం, దానికి—తను కళ్లలో ఇవ్వబోతున్న సూచనలనయినా గమనించకుండా శర్మ స్వతంత్రించి ఉన్నది ఉన్నట్టు జవాబు చెప్పటంతో అంతా పాడయి పోయింది. అంత చెప్పినా గాని ఇంత తెలివితక్కువనా ప్రవర్తించిన శర్మని ఏం చేసినా పాపంలే దనిపించింది. కాని ఆ కోపాన్నంతనీ అణుచుకోవలసి వచ్చింది.

"అదేమిటండోయ్! బావగారూ!.....ఇంత వరకూ నాకోసమే స్టేషన్ కొచ్చా నన్నారు..... ఇప్పుడేమో ఇలాగ అంటున్నారు...ఏమిటది??" ఇంతవరకూ చెప్పిన మాటలన్నీ మా చెల్లెమ్మ దగ్గరకి వచ్చేసరికి మారిపోయాయే!.." అన్నాడు ఆశ్చర్యపోతూ.

దాంతో అగ్గిమీద గుగ్గిలం వేసినట్టయింది సూర్యానికి. తను వీడయితే సరోజకి తెలియకుండా అతి రహస్యంగా జరగాలనుకున్నాడో అది బట్టబయలయిపోయింది. దీనికంతకీ కారకుడు శర్మే! శర్మమీద ఆ క్షణంలో సూర్యానికున్న కోపం ఇంతా అంతా కాదు!....శర్మకేసి చురచురా చూశాడు.

సరోజ సూర్యం ముఖకవళికలను పరిశీలనగా చూస్తూనేవుంది. ఆ ముఖంలో స్పష్టంగా కనిపించే మార్పులని చూస్తూంటే పట్టరాని నవ్వు వస్తోంది. కాని ఆ సమయంలో పైకి నవ్వి పట్టబోతే అంతటి రసవద్వట్టంలో తన భర్త గారి ప్రవర్తనలోని వైవిధ్యాన్ని చూసి అనందించే సమాదవకాశం జారిపోయే పరిస్థితి ఏర్పడుతుందని భయపడి నవ్వునంతనీ లోపలే అణచుకుంది. కాని ఆమెలోని కొంటెతనం మాత్రం అణగలేదు.

"ఆ మనిషి అంతేరా అప్పయ్యా! అన్నీ అబద్ధాలే! చూశావుగా—ఇంత చిన్న విషయానికి ఏ దగ్గిర ఒకమాటా, నాదగ్గిర ఒకమాటా చెప్పారు అయిన తీరులే అంది!....." అంది.

"పోనీలేవే అమ్మాయ్! వేళాకోళానికని అలాగ అన్నాడేమోలే! అంతమాత్రానికి ఫరవాలేదులే!" అన్నాడు శర్మ అక్కడికి తను సూర్యాన్ని వెనకేసుకు వస్తున్నట్టు.

సరోజ ఒకరాగ ఇవ్వ వీరిని ఇంతటితో ఆపక పోయినట్లయితే ఇద్దరూ కలిసి తనని ఒక కూత కూయిస్తారని గ్రహించిన సూర్యం, "అయితే ఇదేనా ఏమిటి? మర్యాదలు తెలిసి ఉన్నవారు ఇంటికి వచ్చినవారిని ఆదరించే పద్ధతి ?..... ఇందాకనగా వస్తే పీఠాలో నిలబెట్టి, పూకడంపుడు ఉపన్యాసాలు ఇవ్వటం తప్పిస్తే, వచ్చిన నువిషికి నంచినీళ్లే కావాలో, కాఫీయే కావాలో కనుక్కోవటం, ఇవ్వటం అనేది ఏదేనా ఉందా?.ఇంతేనా? అసలు బాగా! ఇవాళ రోజంతా ఇలాగే ఉండనుకో! అక్కడికి ఇంకా నువ్వు ఇవాళ చాలా అదృష్టవంతు డవనే చెప్పాలి. అసలు బంధువనేవాడు ఎవరొచ్చినా ఇక ఈ రోజున విస్తర్లో అన్నం పెట్టనని ప్రతిజ్ఞ చెయ్యబోయింది. ఇంతలోకే నీ అదృష్టవశాత్తూ ఆ ప్రయత్నం విరమించుకుంది. కారణమయితే తెలియదుగానీ!... లేకపోతే ఈ రోజు నేను ఈ వూళ్లో వుండి కూడా లేని వాణ్ణై అవుదునన్నమాట!....సరే! ఏదో ఆ గొడవ తప్పిందనుకుంటే చూశావా? ఇప్పుడిక! ఏం చెప్పను?" అన్నాడు సూర్యం తను చెప్పిన మాటల కనుగుణంగా కరచాలనాదులు చేసి అభినయిస్తూ.

అప్పుడప్పుడే సూర్యాన్ని వోడించానన్న గర్వంతో సరోజ ఉన్న సమయంలో సూర్యం ఈ మాట అనటంతో సరోజ ముఖం కొంచెమారింది. కాని అంతలోనే సర్దుకుని "వాల్లండి! నేర్చుకు పోయారు! ఇట్టే కథలల్లేస్తారు...ఎంచక్కా!... అదేం కాదురా! అప్పయ్యా!..." అని సరోజ పూర్తిచెయ్యకుండానే సూర్యం అందుకున్నాడు.

"అయితే అయినదేదో చెప్పు!....పోనీలే ! సిగ్గుపడుతున్నట్టున్నావు....నేనే చెప్తానులే!..." అని ఉపక్రమించబోయాడు సూర్యం.

"వాల్లండి ! ఈ సాదంతా పెట్టుకుని కూచుంటే భగవ అయినట్టే ! అన్నయ్యా ! ఆయన అలాగే ఉంటారుగాని, ఇలాగా! కాస్త కాళ్ళు కడుక్కుని మంచి నీళ్ళు త్రాగుదువుగాని! ఇంతలోనే కాఫీ ఇస్తాను..." అని శర్మని తన వెంట తీసుకుపోయింది సరోజ.

"ఇప్పుడయితే తీసుకు వెళ్ళావు గాని, ఆనక అక్కడికి తీసుకు వెళ్ళగలవు?.....సీ కథంతా మీ ఎన్నయ్యకి భోజనం దగ్గిర చెప్పాల్లే!.....శర్మా ! అంతా వివరంగా నేను చెప్పితీరుతానులే! ఏం భయ పడకు!..." అని శర్మకి భరోసా ఇచ్చాడు సూర్యం. ఆ మాటలన్నీ పూర్తిగా విన్నారు శర్మ, సరోజ కూడా.

శర్మ కాళ్ళు, ముఖం కడుక్కుని వచ్చేసరికి సరోజ కాఫీ టిఫిన్ తెచ్చి ఇచ్చింది. కాని సూర్య మాత్రం దానిని ముట్టుకోకుండానే ఉన్నాడు. అసలు ఆ వస్తువుల ఉనికినే గమనించినట్టు లేదు.

"ఏం బావా? అప్పుడే కునుకు పట్టేందేమిటి. కాఫీ, టిఫిన్ ప్రత్యక్షమయిన తర్వాత కూడా ఆలస్యం చేస్తున్నావు?...." అన్నాడు నవ్వుతూ.

"నాకు ఇందాకా కాఫీ ఇచ్చిందిలే! మళ్ళా ఇప్పుడు త్రాగవచ్చే లేదోనని...." అంటూ తెరుగు రాగా చూస్తున్నట్టుగా మాడటం మొదలు పెట్టాడు సూర్యం.

"ఆ!...మ్మ....రే...!...అన్నీ నా అనుమతిమీద చేస్తున్నట్టు మహా!...." సరోజ చురుగ్గా అంది.

"పోన్లేగాని! ఇప్పుడు నీ కిచ్చిందిగా! తనేం దుకూ?....అయినా మా చెల్లెలిని వేళాకోళం చెయ్యాలని గాని, లేకపోతే ఇదంతా మీమిటి?..." అన్నాడు.

"అవున్లే! నీకు అలాగ అనిపించటం సహజమే మరి!...ఒక తల్లి కడుపున పుట్టినవాళ్ళాయె! ఆ మాత్రమేనా ఉండదూ?...." అన్నాడు సూర్యం.

అందరూ కాఫీ, టిఫిను సేవించారు. శర్మ భోజనాలదగ్గిర శర్మ అన్నాడు సమయం కలి పెట్టి:

"బావా! ఈమధ్య చాలా రోజులయింది.... ఒక్కసారి తీసికెళ్ళి పదిరోజులపాటు ఉంచుకుని మళ్ళా తీసుకువచ్చి దిగపెడతాను...నువ్వు మరోళ్ళ లాగ చెప్పక సరోజని పంపాలి!...." అన్నాడు.

అనుకోకుండా వచ్చిన ఈ ప్రసంగం విని ఆశ్చర్యపోయాడు సూర్యం. శర్మ వస్తున్నాడంటే ఎందుకో అనుకున్నాడు గాని, ఇదమిత్థంగా 'ఏని ఇదీ' అని తెలియలేదు. సరోజ కూడా తనలాగే ఆశ్చర్యపడుతూ ఉంటుందని అనుకున్న సూర్యానికి సరోజ ముఖంలో అలాంటి జేమీ కనిపించ లేదు. అసలు ఇదేమీ కొత్త విషయం కానట్టుగానే ఉంది.

సూర్యం అవస్థ శర్మ గ్రహించగలిగాడు. "ఈ మాట కూడా ముందే వ్రాద్దామనుకున్నాను. కాని

(మిగతా 4 వ పేజీలో)

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మే 30 వ తేదీని విశాఖపట్నంలోని ప్రేమసమాజాన్ని సందర్శించినప్పటి చిత్రం

తోడు దొంగలు ★

రచన
శ్రీ మధిర భానుమమూర్తి

"మారడమంటే మరీ అంత ఇదిగా మారతాయని కాదు గాని పరిస్థితినిబట్టి, సందర్భాన్ని బట్టి, విషయాన్నిబట్టి కాస్త మార్చుకుంటూండాలి!....అంతేగాని ఇక దేనికయినా ఒకటే పద్ధతంటూ కూచుంటే ఎలాగ?...." అంది.

"అయితే ఇంతకీ నువ్వనే దేమిటి?" ఒక మోస్తరుమొగుగ కనవరిచాడు ఆ ప్రశ్న వెయ్యటంలోనే.

"మనకి నిజానికి అవసరం లేకపోయినా, ఆ వస్తువుని మనం కొనకపోయినా, ఒక్కొక్కప్పుడు దాన్ని గురించి వాకబుచేసినంతమాత్రాన దోషమేమీలేదు. అంతేకాదు. అలా చెయ్యటం ఒక్కొక్కసారి అవసరం కూడా కావచ్చును....."

"ఊహూ!....."

"అందుచేత మనం అన్నింటికీ అంత విపరీతమయిన నియమాలు పెట్టుకుని కూచుంటే కుదరదు. అవసరమైనప్పుడు కాస్త సడలించుకోవాలి....."

"అలాగే!—నీకు ఎలాగ కావాలంటే అలాగే చేసుకో! మధ్యన నాకెందుకు?...."

"నే నొక్కణ్ణేనే కాదు....అందరూ అలాగే చేసుకుంటే బాగుంటుందని.." అంటూ నసిగింది సరోజ.

"అందరి మాటకేంగాని, మీ ఆడవాళ్ళందరూ తప్పకుండా ఈ విషయం గుర్తుంచుకుంటూరు. చూడు కొనినా, కొనకపోయినా గాని తప్పని సరిగా ప్రపే పోయే ప్రతి వస్తువుని పిలవటం, అరగంటసేపు ఆ వస్తువులన్నీ పరిశీలించిన తర్వాత అన్నింటికీ తలొకవంకపెట్టి పంపించి వెయ్యటం మీ స్త్రీ జాతికి..అలవాటేగా!..అందుచేత ఇంక వాళ్ళకి చేరే చెప్పటం ఎందుకు?...."

"ఓ! మరే! అక్కడికి మీరేఎక్కువగా జాగ్రత్తగా ఉండేది— కాదూ! పాపం! చూసిన వస్తువల్లా కొనేసి మా ఇళ్ళన్నీ నింపేస్తున్నారు కాదూ? అన్నీ మహా కొనేసినట్టుగానే చెప్తారు!.....ఈ మధ్యన కబుర్లు అన్నీ ఇంతే! చెప్పేదానికీ, చేసేదానికీ ఎక్కడా సంబంధం ఉండదుకదా!....." ఎంత అణుచుకుందామన్నా సరోజకి కోపం ఆగలేదు. అందుచేత బయటకు వెళ్ళగక్కింది.

"సరే! అయితే!....ఎన్ని కొన్నాగాని కొనని వాళ్ళమే అయినప్పుడు ఇక అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టి కొనటంమాత్రం ఎందుకు ?..... చెప్పావుగా? ఇకమీదట నేనూ జాగ్రత్తగానే ఉంటానులే!....డబ్బూ ఖర్చయి, మాటా దక్కక ఎందుకొచ్చినది ఈ బేడద అంతాను.."అన్నాడు ఏనుగ్గా.

"అన్నింటికీ ఇట్టేఇట్టే అర్థాలు తీసేస్తారు వక్కగా....నన్ను వూరికే రెచ్చగొట్టే అవసరంగా మాటలు అనిపించి, అందులో ఒకమాట పట్టుకుని, అక్కడనుంచి పారిపెంపు మొదలు పెడతారు. ఏమిటో!....." అంది సరోజ. ఆ మాటల ధోరణిలో కాస్త సంధిప్రయత్నాలు చేస్తున్నట్టుంది.

అది కనిపెట్టిన సూర్యం లోపలే ఆమె అమాయకత్వానికి నవ్వుకుని "అయినా గాని, నీకు బాధేముంది?....నేను ఇదివరకూ ఏమీ కొనలేదు. ఇకముందు కూడా ఏమీ కొనను...ఈ విషయం నీకే స్పష్టంగా తెలుసు. అలాంటప్పుడు మనకి ఇదేనా ఏమిటి? శర్మగారంటేను, శాస్త్రి అంత నిర్లక్ష్యాన్ని ప్రదర్శించటం చూసి చాలా ఆశ్చర్యపడ్డాడు. ఇక గత్యంతరం లేకపోవటంవల్ల, తనకు తానయి నేరుగా చెప్పటం ఇష్టం లేక పోవటంవల్ల, అంతవరకూ ఏం చెయ్యాలో ఇప్పుడు నిశ్చయించుకోలేక బాధపడుతున్న నుబ్బారావు నుద్దేశించి "ఒరేయ్! నుబ్బారావ్! నువ్వు ఇప్పుడు అలస్యం చెయ్యక తిన్నగా స్టేషనుకెళ్ళి, శర్మగారిని కలుసుకుని నే చెప్పిన మాటలు చెప్పు...అయన్ని ఎరుగుదువా?—లేకపోతే నే చెప్తాను...మాంచి నీటుగా సూటు వేసుకుని, నున్నగా, సాదుగ్గా ఎర్రగా ఉంటారు...చూడు! అయిన నువ్వు చెప్పినమాట వినక తిన్నగా మనింటికే బయలుదేరి వస్తానంటాడేమో!—కొంచెం మొండి ఘటంలే!...ఒకవేళ అలాగనక అన్నట్టయితే, ఇది మీ బావగారు స్వంతంగా చెప్పింది కాదు— మీ చెల్లెలుగారు చెప్పమంటేనే చెప్పారు..నా దెవులతో నేనే నిన్నానండి!—అని చెప్పు..."అని హెచ్చరిక చేశాడు.

ఇంట్లోకి వెళ్ళబోతూ ఈ మాటలు విన్న సరోజ చటుక్కున వెనక్కి తిరిగి "మా శారా! నేను అనుకుంటూనే ఉన్నాను. మీరు మాట్లాడే ధోరణి చూస్తేనే నాకు అనుమానం వేసింది. శర్మగా రనటంతోటే మా అన్నయ్యేనేమో ననుకున్నాను. అయినా ఇంతచేటి వేళాకోళమా ?..." అంది సూర్యాన్ని సమీపిస్తూ.

"నాది వేళాకోళమేముంది?—నేను పూర్తిగా చెప్పకముందే నువ్వు చిరాగ్గా మాట్లాడ్డం ప్రారంభించావు. పైగా ఎన్నోసార్లు చెప్పటానికి ప్రయత్నించాను కూడా....కాని, నువ్వు చెప్పనిస్తేనా?... నేను అక్కడికీ నీకు చెపుతూనే ఉన్నాను—తొందర పడొద్దని!.....విని?—నువ్వు విన్నదేదీ?....." అన్నాడు సూర్యం.

"ఇదుగో! ఇప్పుడిలాగంటారు గాని, అప్పుడు మాటవరసకేనా అన్నారా—మా అన్నయ్య వస్తున్నాడని ?...."

"అదీ కథ!—నివరకీ నింద నాకు! నువ్వేమో నేను మొదలుపెట్టినప్పటినుంచి, చుట్టూ లైనవర్నీ గడప త్రొక్కనివ్వనంటూ కూచుని ఇప్పుడు ఇలాగా— అనటం?" అని అడిగాడు.

"అంటే ఇలాంటి వాళ్లనేనా?— నేను అన్న దానికి అర్థం?—" అంది.

"అది నాకేం తెలుస్తుంది! నేను ఎంతగా బతిమాలినా వినకుండా నువ్వు అదేమాట పదే పదే అంటే, నీకు మీ అన్నయ్యయినా సరే, ఇవాళ ఇక్కడికి రావటం ఇష్టం లేదేమోనని, ఒకేళ వస్తే వండి పెట్టవేమోనని అభిప్రాయపడి ముందుగానే కబురు చెయ్యటం మంచిదని నుబ్బారావుని పిలిచాను—" అన్నాడు ఆమాయకంగా ముఖంపెట్టి.

"వాల్లండి! ఎవరేనా వింటే నవ్విపోయేరు! వేళాకోళానికేనా ఒక హద్దూ పద్దూ ఉండక్కర్లేదు?—నుబ్బారావుని పిలిచినంత మాత్రాన నష్టం ఏమీ లేదు. బజారు కెళ్లి శుభ్రమైన కూరగాయలూ అవ్వీ తెచ్చి పెడతాడు. డబ్బిచ్చి పంపండి" అంది సరోజ.

"మరి స్టేషనుకో!—" అని అడిగాడు సూర్యం.

"మీరు వెడుదురు గాని, లేకపోతే మాట్లాడకుండా ఉరుకోండి—వాడే వస్తాడు...నుబ్బారావ్! కాస్త బజారు వెళ్లి ఇవ్వి తెచ్చిపెట్టు నాయనా!" అని క్షణంలో తిన్నదాసి నుబ్బారావు చేతికిచ్చింది సరోజ.

నుబ్బారావు బజారుకి వెళ్లాడు. సూర్యం సరోజని పిలిచి "నేను స్టేషనుకి వెళ్లేందుకు వీలేదు—పోనీలే—వాడే వస్తాడు. వాడికి మన ఇల్లు తెలుసు—" అన్నాడు.

"మీ ఇష్టం! నాతో చెప్తే నేనేం చేస్తాను. అయినా మీకు ఎవరు చెప్పగలరు? మీకు ఎంత తోస్తే అంత! దానికేమైనా తిరుగు ఉంటేనా? పైగా, మీరు వస్తే మావాళ్లు స్టేషనుకు రావాలి గాని, వాళ్లు వస్తే మీ రెందుకు వెడతారు?"

"అదుగో! అలాంటి మాట లంటే అసలు సహించను—ఆ మాటకి వస్తే మీ వాళ్లకన్నా నేనే ఎక్కువ మర్యాద చేస్తాను—"

"అవున్నండి! మీరే గొప్పవారు! ఎందుకు అనవసరంగా గిల్లి జబ్బు పెడుతారు?—మీకెలా తోస్తే అలాగ చేసెయ్యండి!—నాకు అవతల బోలెడు పనుంది. వాడు వచ్చేసరికి కాస్త కాఫీ తయారు చేస్తే—పాపం—ప్రయాణం చేసి వస్తాడేమో! గుక్కెడు తాగుతాడు.—"

"కాఫీ లాంటివి తయారు చేసేటప్పుడు—ఒక్కళ్లకి చెయ్యకూడదని ధర్మ శాస్త్రంలో ఉంది—నీకు తెలుసా?—" అని సీరియస్‌గా అడిగాడు.

"మీకు కూడా కావాలని సూటిగా చెప్పకూడదూ?—"

"అబ్బె! నాకు కావాలని కాదుగాని మీ అన్నయ్యకి తోడుగా ఉండేందుకని!—"

"సరేలెండి! మీకూ చేస్తాను—" అని లోపలికి వెళ్లబోయింది సరోజ.

"మాడు నాకు కొంచెం మనుండి—ఇప్పుడే వస్తాను—" అన్నాడు.

"స్నేహమనేసా వెళ్లకుండా వచ్చేసేటికి ఇంట్లో కూడా ఉండరన్నమాట!—" అని అడిగింది.

"ఇంట్లో ఉండకపోవడం కాదు. కాస్త అర్జెంటు పని. త్వరగా పూర్తిచేసుకుని మా అన్నయ్య వచ్చే వేళకి వస్తేసుంటుడు ప్రయత్నిస్తానుగా!—"

"ఏమీ! మీ అబ్బాయి మీ కెవరు చెప్పగలరు? మీ కెంత తోస్తే అంత!—మళ్లా మర్యాదలని గురించి ఇతరులకి చెప్పమంటే బోలెడన్ని చెప్పగలరు!—" అంది మూతి అటొక రకంగా త్రిప్పుతూ.

"అప్పుడే ఆగ్రహం అవేశించిందా? భేష్! ఇది ఆడంగుల చేతిలోని బ్రహ్మాస్త్రం కదా? కాని దేవీ! నేను వెళ్లక తప్పదు నువ్వుమాత్రం శ్రద్ధగా కాఫీకాని, టీకైతే కాస్త ఘనపదార్థం కూడా తయారుచేసి సిద్ధంగా ఉండు—" అని హెచ్చరించాడు.

"అప్పుడు తమరేమో వచ్చి బాగా ఆరగిద్దురు గాని!—" అంది.

"నాకు కూడా ఇస్తానంటే నేను కాదుననుకో అంటూ బయలుదేరి వెళ్లాడు.

సరోజ వంటింట్లోకి వెళ్లి వంట ప్రయత్నంలో పడింది. కాఫీ కాచి ఫ్లాస్కులో పోసి, కొంచెం టిఫిను కూడా తయారుచేసి, నుబ్బారావు తెచ్చి ఇచ్చిన కూరగాయలు తీసుకుని వంటకూడా పూర్తిచేసింది.

ఇంతలో సూర్యం శర్మ కలిసి వచ్చారు. తన భర్త, తన అన్నగారు కలిసి రావటం చూసి ఆశ్చర్యపోయిన సరోజ తన అనుమానం తీర్చుకోవటానికి "అయితే మా అల్లు ఎలాగ తెలిసిందన్నయ్యా! ఇంత త్వరగానూ? ముందు కాస్త ఇంగారు పడ్డా వేమో!—" అంది భర్త వంక చూస్తూ.

సూర్యం ఇంగారుగా శర్మ ముఖంలోకి చూశాడు. శర్మ ఇదేమీ గమనించకుండానే చాలా స్నేహితంగా జవాబిచ్చాడు. "దానికేముందమ్మా! నేను రైలు దిగేసరికి బావ స్టేషనులో సిద్ధంగా ఉన్నాడుగా!—ఇంక ఇదేముంది?—బావ రాక పోతే కష్టపడి ఉందును."

"ఏమిటి? ఈయనగారు స్టేషనుకి వచ్చారా?..."చాలా ఆశ్చర్యపోయింది సరోజ.

"అవే! ఆ పని వెంటనే అయిపోయింది. ఎలాగూ ఇంతవరకూ వచ్చాను గదా అని స్టేషనుకి వెళ్లాను—"

తారాబలం-చంద్రబలం

1957 జూన్ 9 వ తేదీ ఆదివారంనుంచి జూన్ 15 వ తేదీ శనివారంవరకు

గ్రహస్థితి:

మేషంలో కేతువు, వృషభంలో బుధుడు, సూర్యుడు 14 వ తేదీ సాయంత్రం 7 గంటలవరకు వృషభంలో, తరువాత మిథునంలో, మిథునంలో శుక్రుడు, కుజుడు 10 వ తేదీ రాత్రి 10—30 గంటలవరకు మిథునంలో, తరువాత కర్కాటకంలో, సింహంలో గురువు, తులలో రాహువు, వృశ్చికంలో శని, చంద్రుడు తుల, వృశ్చిక, ధనుర్మకరాలలో.

బంగారు ధర 12, 13 తేదీలలో లోగడ కన్నా కొంత మందీగా ఉంటుంది.

వెరుశనగ నవ్వు, నూనె ధరలు 10, 11, 12 తేదీలలో ఉన్న ధరకన్నా 13, 14, 15 తేదీలలో ధర తగ్గి వుంటుంది.

మేషం: [అశ్విని, భరణి కృత్తిక 1 వ పా.]

వ్యవహార సందర్భాలలో ఈ వారం జయప్రదంగా ఉంటుంది. మిమ్ములను 'వంచించువారు' అని అనుకొన్న మీ విరోధులే పరాభవం పొందుతారు. ఈ వారం మీరు ఆరోగ్యం విషయంలో ఎక్కువ జాగ్రత్తగా వుండవలసిన అవసరం ఉన్నది. ఏ విధంగా, ఏ మాత్రం అశ్రద్ధ చేసినా పెద్ద బాధలకు గురి కావలసి వస్తుంది. ఇతరులకు యిచ్చి వున్న డబ్బు చేతిలోకి రావటానికి కొంత చిక్కు కనబడుతుంది. శుభ కార్యాలు పూర్తి అవుతవి. సంతోష వాతావరణం (ఆరోగ్యం తప్ప) నిండి ఉంటుంది. దూరపు ప్రయాణాలు చేస్తారు. స్థిరాస్తిమీద, వాహనాలమీద, విలువగల యంత్రాల మీద డబ్బు వ్యయపరుస్తారు. ఉద్యోగ, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు ఏర్పడుతవి. 10, 11 తేదీలలో దండగ చాకిరీ, అనారోగ్యం.

వృషభం: [కృత్తిక 2, 3, 4, పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారం చాలా యోగాదాయకమైన కాలం. చేత పట్టిన ఏతి ప్రయత్నం, కొద్ది ఆలస్యంతో విజయవంతంగా పూర్తి అవుతుంది. మాట పలుకుబడి గాని, డబ్బుకు గాని ఈ వారం ఏ విధమైన లోటు వుండదు. పెద్ద వ్యవహారాలు జరిపితేనే గాని పరిష్కారానికి రావు అని అనిపించిన కొన్ని చిక్కులు బహు తేలికగా పరిష్కారం అవుతవి. వీటి మూలకంగా డబ్బు, స్థిరాస్తి మొదలయినవి చేతిలోకి వస్తవి. ఈ వారం ప్రారంభంలో అతి ఉష్ణతనల్ల కొద్ది అనారోగ్యం చేయగల సూచన లున్నవి. ఈ వారంలో ఆప్త బంధువుల కష్ట పరిస్థితులలో తల దూర్చి సహాయం చేస్తారు. ఉద్యోగ, వృత్తులలో గత వారంకన్నా ఈ వారం ప్రోత్సాహకరంగా ఉంటుంది. 14, 15 తేదీలలో ప్రయాణాలు, పుణ్యకార్యాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

శుభయోగ కాలం కాదు అని అనటానికి వీలు లేదు గాని, సుఖమూ, శ్రాంతీ లేని రోజులు అని మాత్రం కనబడుతుంది. లోకంలో గౌరవం, మర్యాద పెరుగుతవి. సుఖంగా కాలం గడపటానికి అవసరమైన అన్ని పరిస్థితులు ఏర్పడుతవి. అన్ని హంగులూ అవరుతవి. అంతేగాకుండా మీరు ఏంతో ఉదార బుద్ధితో యితరులకు సహాయం చేయటానికి నడుం కట్టుకొని కూర్చుంటారు. ఈ పరిస్థితులలో అనారోగ్యం, కుటుంబంలోని చికాకులు వికృత రూపం పొంది, సుఖాన్ని, శాంతిని దూరంగా తరిమివేస్తవి. స్థిరాస్తి సంబంధంలో వ్యవహారాలు తలయెత్తేటట్లు కనబడవచ్చు. కాని, మీరు కొంత నిబ్బరం చూపితే అన్ని చిక్కులూ నాటంతట అవే అణిగిపోతవి. వృత్తిలో ఆదాయం కొద్దిగా పెరుగుతుంది. 13, 14 తేదీలలో శుభ కార్యాలు, ప్రయాణాలు.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం, పుష్యమి, ఆశ్లేష.]

చెట్టు యిచ్చే నీడవల్ల చెట్టుకు ఉపకారం లేదు. కాని, ఆ నీడ బాటసారులకు ఉపకారం చేస్తుంది. అట్లాగే, మీరు సర్వ సమృద్ధి కోసం దేహంతోను, మనస్సుతోను, బహు తాపత్రయ పడతారు. ఆ సమృద్ధివల్ల పొందదగిన సౌఖ్యానుభవాన్ని మీ చుట్టూ వున్నవారు అనుభవిస్తారు. మీరు దైవం మీద సర్వభారం ఉంచి మనస్సుకు శాంతిని కల్పించటానికి ప్రయత్నించటం అవసరం. దైవానుగ్రహం వల్ల కోర్టు కచేరీ వ్యవహారాలలో అనుకూలత కలుగుతుంది. పుణ్యక్షేత్ర ప్రయాణాలు చేస్తారు. మీ వ్యవహార ప్రజ్ఞాబలంవల్ల లోకులకు ఉపకారం జరుగుతుంది. స్థిరాస్తి, సుఖోపకరణాలు సమకూర్చుకొంటారు. ఉద్యోగ, వృత్తులలో చికాకు ఎక్కువ. శుభకార్యం నెరవేరుతుంది. 10, 11 తేదీలలో పిల్లల అనారోగ్యం, భోజన అసౌఖ్యం.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం కొంత ఆశాంతికరమైన వారంగా కనబడుతుంది. ఒడుదుడుకులు లేకుండా నడుస్తూ ఉన్న జీవితపు నడకలో అకస్మాత్తుగా ఒక కల్లోలం రేగుతుంది. ఈ సందర్భంలో మీరు కలవరపడకుండా కొంత నిబ్బరంతో ఉంటే ఈ కల్లోల పరిస్థితి కొద్దిలోనే మారిపోతుంది. మీరు వృత్తికి, ఉద్యోగానికి, గౌరవానికి చిక్కు రాకుండా చూచుకొనవలసిన కాలం. సమానంగా, లాభకరంగా ఉండే అవకాశాలు నాలుగైదు కనబడుతవి. వాటిలో దేనిని గ్రహించటం అప్పుడే సమస్య అవుతుంది. పిల్లల శుభకార్య సందర్భాలలో కూడా ఇటువంటి చిక్కే ఏర్పడుతుంది. కోర్టులో గెలుపు కలుగుతుంది. 9, 10 తేదీలలో పుణ్య ప్రయాణాలు, పెద్ద ఖర్చులు, గొడవలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

డబ్బు, ఆస్తి సంబంధమైన సమస్యలు రకరకాలుగా బాధిస్తవి. స్థిరాస్తిని ఒకచోట వున్నదానిని అమ్మటం, యింకొక చోట కొనటం, విలువగల వస్తు వాహనాలను కొనటం, అమ్మటం యిటువంటి సందర్భాలలో ఈ వారం ఇతరుల సలహాలను గుడ్డిగా అనుసరించకుండా మీ వివేకంతో ఒక నిర్ణయం చేసుకొంటే చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ కారణంగా బంధువులలో, స్నేహితులలో కొందరితో విరోధాలు కూడా రావచ్చు. దేవుని దయవల్ల మీరు మానసికంగా చికాకులు పడవచ్చు గాని, నష్టాలు పొందరు. ఈ వారం మొదటి సగంలో శుభ, సంతోషకార్యాలు నెరవేరుతవి. వృత్తి, ఉద్యోగాలలో గౌరవ ఆదాయాలు పెరుగుతూ మార్పులు కనబడుతవి. 11, 12 తేదీలలో అనారోగ్యం, అల్పులతో తగాదాలు.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

గడచిపోయిన ఏడెనిమిది వారాలలో ఉంటూ వచ్చిన అశాంతి ఈ వారం నుంచి తగ్గి రాగల సూచనలు కనబడుతున్నవి. కుటుంబంలోని వారి ఆరోగ్య క్షేమాల విషయమై యెక్కువ జాగ్రత్త చూపటం అవసరం. ఈ సంబంధంలో దూరపు ప్రయాణాలు చేయవలసిన అవసరం రావచ్చు. స్థిరాస్తి సంబంధంలో కొద్దిగా చికాకు ఏర్పడి, కొంత డబ్బు దుబారాగా ఖర్చు అయినా, పాత చిక్కులు శాశ్వతంగా పరిష్కారం అవుతవి. ఈ వారం కూడా కుటుంబంలో పెద్ద మొత్తాలలో డబ్బు ఖర్చు అవుతుంది. కోర్టు వ్యవహారాలలో జయప్రదంగా ఉంటుంది. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమఎక్కువ, ఆదాయం తక్కువ. గౌరవం చెడకుండా చూచుకొనండి. 9, 10 తేదీలలో అసౌఖ్యం, చోరభయం, పుణ్యకార్యాలు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

అసౌఖ్యం యెక్కువ. అయినా, అన్నివిధాల ప్రోత్సాహకరమైన కాలం. పది మందిలో గౌరవం పెరుగుతుంది. అతి ముఖ్యమైన దూరపు ప్రయాణాలు చేస్తారు. ఉన్నత పదవులలో ఉండే వారు గౌరవించి అవసర సహాయం చేస్తారు. పిల్లల శుభ, సంతోష కార్యాలు—కొంత శ్రమపడి నెరవేర్చవలసి వచ్చినా—చర్యవసానంలో చాలా తృప్తికరంగా నెరవేరుతవి. కుటుంబానికి స్థిరమైన ఆదాయాన్ని యిచ్చే వనరులను ఏర్పాటు చేయగలుగుతారు. జాయింటు వ్యాపారాలు పెట్టటానికి యిది అనుకూల కాలం. ఈ సంబంధంలో సమర్థులు, యోగ్యులు అయిన వ్యక్తులు మీతో చేరుతారు. విలాస, వినోద సందర్భాలలో హుషారుగా ఉండి, ఖర్చులు తగ్గించుకొనటం మంచిది. 14, 15 తేదీలలో డబ్బు చిక్కులు. అసౌఖ్యం, ప్రయాణాలలో నష్టం.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ప్రశాంతతకు ఎప్పటి కప్పుడు ఏదో ఒక విధంగా భంగం వస్తూ వుంటుంది. మీ యింట బంధుమిత్రుల రాకపోకల తాకిడి యెక్కువగా ఉంటుంది. ఈ సంబంధంలో మీ అంచనాకు, తాహతుకు మించి డబ్బు ఖర్చు అవుతుంది. అయినా, ఈ సంబంధమైన సుఖాన్నిగాని, ఆనందాన్ని గాని మీరు అనుభవించటం అరుదు. త్రిప్పట, వ్యవహారపు ఆదేవనలు, అనారోగ్యపు ఉపద్రవాలు చెలరేగి, మీకు విఘ్నాలు కలిగిస్తవి. మీ మనస్సులో నిరుత్సాహ నీరసీ, విరక్తినీ రేపుతవి. ఈ సమయంలో మీరు, దైవంమీది విశ్వాసంతో కొంత ధైర్యంగావుంటే మీ స్థితిగతులకు భంగం రాదు. శుభకార్య సంబంధంలో వివాదాలు రాకుండా చూచుకొనండి. వృత్తిలో అనుకూలత కనబడుతుంది. 11,12 తేదీలలో పుణ్యకార్యాలు, అసౌఖ్యం.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2పా.]

ఇది ఒక విధంగా పరీక్షా కాలం. ముఖ్యంగా డబ్బు విషయంలో గత వారంలో కనబడిన అనుకూలతకు. ఈ వారం ప్రతికూలత కొంత కనబడుతుంది. అయినా, మీరు కంగారు పడవద్దు. ఈ ప్రతికూలత, చాలా తాత్కాలికమైనదే. అయితే, మనోవేదన యెక్కువ. మీరు అప్పుల తృప్తికోసం ఎంత డబ్బు ఖర్చుచేసినా, ఎంత శ్రమపడినా, అందరూ అలక్ష్యంగాను ఆక్షేపణ గాను చూస్తారు. స్వజనం అంటే ఒక విధమైన విరక్తి ఏర్పడుతుంది. అసౌఖ్య కరమైన ప్రయాణాలు చేస్తారు. వృత్తి, ఉద్యోగాలలో మంచి మార్పులు వచ్చేటట్లు కనబడుతవి కాని, ఆ మార్పులు కనపడినంత తొందరగా రావు. పిల్లల యోగ, క్షేమారోగ్యాల విషయంలో బాగా హెచ్చరిక కలిగి వుండండి. 12, 13, 14 తేదీలలో ప్రయాణాలు, శుభ, పుణ్యకార్యాలు.

కుంభం: [ధనిష్ఠ 3, 4, పా, శతభిషం. పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

మనస్సులోని ఆలోచనలు ఫలించటంకోసం ఇంకా రెండు మూడు వారాలు వేచి ఉండటం అవసరం. అనవసరమైన సంధోళాను కల్పించుకొని అశాంతి పొందవలదు. ఇదిఅసౌఖ్యవంతమైన కాలం కాని, అవయోగ కాలం కాదు. అందువల్ల మీరు మీ భవిష్యత్తును గురించి కూడా బేజారు కాకుండా ధైర్యంగా వుండండి. ఈ వారం రెండవ భాగంలో ప్రయాణాలకోసం, పుణ్యకార్యాలకోసం అంతులేకుండా డబ్బు ఖర్చు అవుతుంది. ఆరోగ్యంలో కూడా చికాకులు ఏర్పడుతవి. చేతిలోకి రావలసి వున్న పెద్ద మొత్తపు డబ్బు తొందరగా చేతికిరాదు. కోర్టు వ్యవహారాలలో స్తబ్దత ఏర్పడుతుంది. 9, 10 తేదీలలోశుభకార్యాలు, వస్త్రవాహనాల కోసం పెద్ద ఖర్చులు.

మీనం: [పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి.]

గడవిపోయిన నాలుగైదు వారాలలో ఎంత ప్రయత్నించినా కలిసిరాని కొన్ని పెద్ద ప్రయత్నాలు ఈ వారం కూడివచ్చే సూచనలు కనబడుతున్నవి. అందువల్ల మీరు మనస్సును స్థిమితంగా ఉంచుకొని ముందు కార్యక్రమాలను నిర్ణయించుకొనండి. స్నేహితులుగా ఉండేవారితో విరోధాలు రావటానికి అవకాశాలు మీ ద్వారానే యేర్పడేటట్లు కనబడుతున్నది. ఈ వారం చివరరోజులలో మీరు మీ ఆరోగ్యాన్ని గురించి ఎక్కువ శ్రద్ధ కలిగి మెలగటం అవసరం. పిల్లల క్షేమారోగ్యాల విషయంలో కూడా ఈ వారం ప్రత్యేక జాగ్రత్త తీసుకొనవలసి వస్తుంది. శుభ కార్యాల నిమిత్తంలో దూరపు ప్రయాణాలు చేస్తారు. కోర్టు వ్యవహారాలలో కొత్త చేదేలు తలయెత్తుతవి. డబ్బు చిక్కు కొంతవరకు తగ్గుతుంది. ఉద్యోగ, వ్యాపారాలలో శ్రమ యెక్కువ. ఫలితం అంత తృప్తికరంగా ఉండదు. 12, 13 14 తేదీలలో డబ్బు రాబడి, శరీర అసౌఖ్యం, ప్రయాణాలు.

—శ్రీ పాతూరి సుబ్బరాయశాస్త్రి.
147/11 డి. బాలాజీనగర్, మద్రాసు—14.

పారిస్, జూన్ 6—పాలస్తీనా ఆరబ్ శరణార్థి బాలబాలికలకు ప్రపంచ విజ్ఞానసమితి ఆధ్వర్యాన జోర్డాన్‌లో ఏర్పాటు చెయ్యబడిన పాఠశాలలు ద్రవ్యాభావం కారణంగా మూసివేయవలసి రావచ్చునని ఆసంస్థ డైరెక్టర్—జనరల్ డాక్టర్ లూథర్ హాచ్. ఇవాన్స్ నేడు కార్యవర్గ సమావేశంలో అన్నాడు.

ఆస్ట్రేలియా కార్మిక మంత్రి హెరాల్డ్ ఎడర్డ్ 40 అంతర్జాతీయ కార్మిక మహాసభ అధ్యక్షుడుగా ఎన్నిక అయినట్టు జెనీవా వార్త.

(8 వ కాలం తరువాయి)

3-50 స్వాగతం; 7-0 వాద్యసమ్మేళనం; 7-30 కొడూర్ కె. ఎస్. స్వామినాథన్: నాదస్వరం (తిరుచ్చినుండి రిలే); మధ్యాహ్నం: 12-30 టి. ఎస్. కోకిలమ్; 1-30 (రా); 1-40 (హిం. వా); 1-50 (రా); 2-40 క్లారినెట్: నిలయ విద్వాంసుడు; 2-50 చిత్తూర్ సుబ్బులక్ష్మి; సాయంత్రం: 5-0 (రా); 5-30 (స్టూ. రి); 6-15 ఎమ్. కణ్ణన్; 6-45 శారదా రాజభూషణం; 7-30 జంత్రసమ్మేళనం; 7-45 (రా); 8-0 శారదా రాజభూషణం: 8-30 సి. వి. కృష్ణమూర్తి; 9-15 పాండిపాఠం; 9-30 పేర్మాదేవి ఎల్. సుబ్రహ్మణ్యశాస్త్రి (వీ), కోయంబత్తూర్ ఎస్. రామస్వామి (మృ); 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి): 211.3 మీటర్లలో ఉ॥ 7-0 (తె. వా)-వాతావరణ సూచన; 7-15 (రా); 8-0 (ఆం. వా); మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 (రా); 1-30 (ఆం. వా); 1-40 (రా); 1-50 (తె. వా); 2-0 (రా); సాయంత్రం: 5-50 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు; 6-0 (ఆం. వా); 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ఆంధ్రలో హిందీవ్యాప్తి—ప్రసంగం (హైదరాబాద్‌నుండి రిలే); 9-0 (ఆం. వా); 9-15 సప్తపది: సీరియల్ నాటిక—రచన: కొడవటిగంటి కుటుంబరావు; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్: 411.0 మీటర్లలో ఉ॥ 6-50 (రా); 7-0 (తె. వా); 7-15 వి. అంకయ్య; 8-0 (ఆం. హిం. వా); 8-30 ఎమ్. జనార్దన్: సితార్; మధ్యాహ్నం: 12-30 (స్టూ. రి); 1-0 (రా); 1-50 (తె. వా): సాయంత్రం: 5-30 జహూర్ ఆలీ, బృందం: కవ్వాలి: 5-45 కర్ణాటక సంగీతపాఠం; 6-0 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాంతీయ వార్తలు; 6-15 జహూర్ ఆలీ, బృందం: కవ్వాలి; 6-30 గ్రామసీమ—సాహిత్య పరిచయము: శాస్త్రరహతకము; గీతావళి: బి. రాధాకృష్ణ; వార్తలు, అభిప్రాయాలు, బజారు ధరలు, వాతావరణము; 7-0 (తె. వా); 7-15 గ్రామసీమ—ప్రణాళిక ప్రగతి—ప్రసంగం; గీతావళి: బి. రాధాకృష్ణ; 7-30 ఆంధ్రలో హిందీవ్యాప్తి — ప్రసంగం: వి. రామమూర్తి; 7-45 వి. అంకయ్య (గా), ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి (వ), ఎ. వెంకటేశ్వరరావు (మృ); 8-45 ఎమ్. జనార్దన్: సితార్; 9-0 (ఆం.ఉ.వా); 9-30 జహూర్ ఆలీ, బృందం: కవ్వాలి; 9-45 బాలకృష్ణరావ్ తుల్సీ; 10-30 ప్రసార సమాప్తి.



గిద్దలూరు సమాజ వికాసాభివృద్ధి కేంద్రం సహాయంతో కంచిపల్లిగ్రామంలో నూతనంగా నిర్మించబడిన పాఠశాలా భవనానికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పిడతల రంగారెడ్డిగారు ప్రారంభోత్సవం చేశారు సభలో మంత్రి శ్రీ సంజీవయ్యగారు ప్రసంగిస్తున్నారు

మార్కెటింగ్ సొసైటీల ద్వారా రైతులు పొందుతున్న లాభాలు

—ఆంధ్రలో కొత్త పథకం ఫలితాలు

గత 50 సంవత్సరాలుగా భారతదేశంలో సహకారోద్యమం నూటికి మూడు వంతులకన్నా ప్రజలకు తోడ్పడలేక పోయిందని, రిజర్వు బ్యాంకువారిచే నియోగింపబడిన గ్రామార్థిక పరిశీలన కమిటీవారు, తాము తయారు చేసిన నివేదికలో ప్రకటించారు. ప్రభుత్వ సహాయం కూడా ఇంతింత మాత్రంగానే వున్నదని కూడా ఆ నివేదిక ఉదహరిస్తూ, దేశార్థిక విధానం, ముఖ్యంగా, గ్రామార్థిక విధానం అధిక సంఖ్యకులైన గ్రామీణ ప్రజానీకానికి, ప్రధాన పరిశ్రమ అయిన వ్యవసాయానికి ప్రయోజనకారిగా వుండాలంటే సహకారోద్యమ విధానం పూర్తిగా మారవలసి వుంటుందని కొన్ని సూచనలను చేశారు. కమిటీవారు అందజేసిన నివేదికను 1955 ఏప్రిల్‌లో ఢిల్లీలో సమావేశమైన రాష్ట్ర మంత్రుల సభవారు ఆమోదించారు.

గ్రామార్థిక పరిశీలక కమిటీవారి సూచనలు స్థూలంగా యిలా:

(1) సహకార పరపతి, మార్కెటింగ్ ప్రాసెసింగ్, నిలవ వసతులు ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్వహింప బడేటట్లు పునర్నిర్మాణం కావాలి.

(2) దీనికి ప్రతి పదికగా విశాల సహకార సంఘాల నిర్మాణం జరగాలి.

(3) ఇప్పుడు చిన్న చిన్నవిగాను, నిరసంగాను వున్న గ్రామ ప్రాథమిక సంఘాలను కలిపి పరిమిత పూచీపై పరపతి సంఘాలుగా ఏర్పాటు చెయ్యాలి. ఇతే, పొష్టవంగా పనిచేస్తున్న ఇప్పటి ప్రాథమిక గ్రామ పరపతి సంఘాలను విశాల సహకార సంఘాలుగానే మార్చాలనే నిర్బంధంఏమీ లేదు.

సభ్యత్వంలో నేమి, మూల ధనం విషయంలో నేమి, వ్యాపార బాహుళ్యాన్నిబట్టి యేమి, సాంకేతిక పాటవంలో నేమి యిప్పటి సంఘాలలో చాలవరకు, యే మాత్రమూ తృప్తికరంగా లేవు. ఇప్పటి గ్రామ ప్రాథమిక సహకార సంఘం సభ్యత్వం సాధారణంగా 50 కి మించలేదు, వీటలో మళ్లీ సంఘంమీద గౌరవాభిమానాలు గల వారి సంఖ్య బాగా తక్కువ. దామాషాయిని సంఘం వాటా ధనం రు. 1,000 లకు మించలేదు. రు. 50 లకు మించియే సభ్యునికి అప్పు మంజూరు లేదు. అప్పులు పొందే సభ్యులు కూడా భూ భామందులు, సంపన్న కుటుంబీకులే.

అందుచేత పునర్నిర్మాణానికి తలపెట్టబడిన మొదటి సోపానం సంఘ స్వరూపంలో మార్పు పైన చెప్పిన విధంగా యేర్పాటయ్యే విశాల సహకార సంఘాల వ్యాపార విస్తీర్ణం, 5 మొదలు 10 గ్రామాల వరకు వర్తిస్తుంది. తద్వారా ఈ గ్రామాల్లో వుండే ప్రతి కుటుంబానికి ఈ సంఘంలో ప్రాతినిధ్యం అభిస్తుంది. ఇట్టి సంఘం వాటా ధనం రు. 20,000 లు వుంటుంది. ప్రతి సభ్యునికి కనీసం రు. 100లైనా అప్పు దొరికే విధంగా సంఘ బుణాధికారం పెరుగుతుంది. పేద రైతులకు కౌలుదార్లకు కూడా సహకార పరపతి సహాయం అందుబాటులో వుండేందుకు బుణం పొందే అర్హతలో మార్పు చెయ్యబడింది. అప్పు కోరే సభ్యుడు భూస్వామి కానక్కర లేదు. పండే పంట మొత్తాన్ని బట్టి, వచ్చే ఆదాయాన్నిబట్టి, అవసరాన్నిబట్టి, సభ్యుని నిజాయితీని బట్టి బుణార్హత నిర్ణయింపబడుతుంది. ఇటువంటి సంఘాలు 1960—61 సంవత్సరాంతానికి 10,000 నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించారు.

ఈ పునర్నిర్మాణ పథకంలో రెండవ మెట్టు ప్రతి వ్యాపార కేంద్రంలోను మార్కెటింగ్ సంఘాల స్థాపన, పంట పండించినంతమాత్రాన సరిపోదు. ఆ పంట ఉత్పత్తిదారునకు లాభపాటిగా అమ్ముడుపోయినప్పుడే ఉత్పత్తికి చేసిన సహాయం రాణిస్తుంది. అందుచేత, ప్రతి మార్కెటింగ్ బేదా వ్యాపార కేంద్రంలో ఒక్కొక్క గోడౌనును స్వంతంగా గాని, అద్దెకు గాని సంపాదించి ఆ గోడౌనులో సభ్యుని తాలూకు పంటను నిలువచేసి, ధర లాభపాటిగా వున్నప్పుడు అమ్మిపెట్టడానికి ఈ మార్కెటింగ్ సంఘం కృషి చేస్తుంది. వ్యాపారంలో రైతుకు తన పంట లాభపాటి ఏ విధానానికి పెక్కు సాధనాలున్నప్పుడే అతని శ్రమకు ఫలితం దక్కుతుంది. ఎక్కడెక్కడ ధరలు యే విధంగా వున్నది, ఎక్కడ అమ్మితే లాభించేది కనగొని అక్కడికి సరుకును యెలా రవాణా చేసుకునేది తెలిసి వుండాలి. అంతేకాక, పండిన పంటను వెనువెంటనే అమ్మజాపితే అంతగా లాభించకపోవచ్చును. కాబట్టి, ధర లాభపాటిగా వుండేవరకు పంటను నిలవచేసుకోవడం ఉత్తమం. పండిన పంటను పండినట్టుగానే అమ్మే దానికన్నా దాని స్వభావాన్ని పరిశ్రమకంగా మార్చి వాడకానికి తయారుచేస్తే (ప్రాసెసింగ్) యింతకన్నా లాభించవచ్చు. ధాన్యం బియ్యంగాను, ప్రత్తి నూలుగాను, నూనెగింజలను నూనెగాను, చెరకును బెల్లంలేదా చక్కెరగాను మార్చి నిల్కయిస్తే రైతుకు అధికతర లాభం రావడానికి అవకాశం ఎక్కువుంది. అనగా, పండించేవారికి వస్తు ఉపయోగానికి సంబంధించిన దేశ, కాల, ప్రాంతీయ పరిచయ జ్ఞానం పూర్తిగా వుండాలి. కాబట్టి సహకారాభివృద్ధి పునర్నిర్మాణ ప్రణాళికలో మార్కెటింగ్ సంఘాలు, ప్రాసెసింగ్‌కు అవకాశాలు కల్పించాలి.

మూడవ మెట్టు సహకార సంస్థల వాటా ధనంలోను, పరిపాలనా విధానంలోను ప్రభుత్వానికి భాగాస్వామ్యం. ముందు ముందు సహకార సంఘాలూ, ప్రభుత్వమూ తమ తమ నిధులను యేకం చేసుకుని భాగాస్వామ్యంతో నడవవలసి వున్నాయి. సహకార సంఘాలు ఆర్థిక జనసంఘాలు అనే ప్రభుత్వంనుండి పొందుతూ వుండడానికి సంస్థల నిర్వహణలో తక్కువ ఆదాయాలు కలవారి భద్రతకు పూచీ వహించడానికి ప్రభుత్వం భాగస్వామికి అంగీకరించింది.

ఐతే, పైనుండి యెంత సహాయం అందినా ప్రజలలో ఉత్సాహం, జిజ్ఞాస వుండకపోతే, ఈ చేసిన పనంతా వృథా అయిపోతుంది. పేకముక్కలతో మేడ కట్టినట్లే వుంటుంది. ధనం రువ్వవచ్చు. సహకార రిజిస్ట్రేషన్‌కు వసతులు కల్పించవచ్చు. నిర్వహణకు సుశిక్షితులైన సిబ్బందిని కూడా సమకూర్చవచ్చు. ఎంత చేసినా ప్రజలలో ఆ కాంక్ష రగుల్కొనక పోతే యిదంతా నిష్ఫలం. ముందు ముందు నిర్మాణంలో నేమి, పురోగమనంలో నేమి క్రొత్త తెన్నులను పట్టవలసిన అవసరం యెంతేనా వుంది. పాత ఫక్కీలో నడిచి లాభం లేదు. సభ్యుడు తీసుకువెళ్లిన అప్పు సాగుదనికే వినియోగిస్తున్నాడని కాని, పండిన పంటను మార్కెటింగ్ సంఘం ద్వారా అప్పు కుండా అమ్ముతాడని కాని ఊహించి లాభం లేదు. అక్షరాల అలాచేసినప్పుడే ఈ పునర్నిర్మాణం ప్రయోజనకరం అవుతుంది. సభ్యునిలో బాధ్యతలను, విశ్వాసాన్ని మాటలతోను, పాటలతోను సాధించడం కష్టం. ఈ కష్ట సాధ్యమైన పరివర్తనాన్ని ప్రజానీకంలో యే నాడు తేగలుగుతామో ఆ నాడు ఈ కృషి సత్ఫలితాల నిస్తుంది. భారత సహకారం ప్రపంచ సహకారానికి ఆదర్శప్రాయ మౌతుంది.

ఈ సంఘటిత సహకారాభివృద్ధి విధానం మన ఆంధ్ర ప్రాంతంలో మూడు జిల్లాలలో ప్రయోగించ బడుతోంది. దీనికి సంఘటిత గ్రామార్థిక ప్రయోగ పథకం అని పేరు. ఇది విశాఖ జిల్లా అనకాపల్లి, యలమంచిలి తాలూకాలలోను, పశ్చిమ గోదావరి, జిలాల్లా డేపల్లిగూడెంఏలూరు తాలూకాలలోను, కర్నూలు జిల్లా ఆదోని, ఆలూరు, పత్తికొండ తాలూకాలలోను ప్రయోగంలో వుంది. ఈ ప్రాంతాలన్నీ కమ్యూనిటీ డెవలప్‌మెంటు, జాతీయ విస్తరణ బ్లాక్‌ల క్రింద నున్నవే. ఇంతవరకు రాష్ట్రంలో 732 గ్రామాలను యేరి వాటికి పర్తించేటట్టు 88 విశాల సహకార సంఘాలు నెలకొల్పబడ్డాయి. ఈ సంఘాలకు వాటా ధనంగా పెట్టుబడి పెట్టడానికి రిజర్వు బ్యాంకు వారు రు. 10.67 లక్షలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పుగా యిచ్చారు. ఈ మొత్తంలో నుండి రు. 6.35 లక్షలు 69 సంఘాలకు వాటా ధనంగా పెట్టబడి పెట్టబడింది. ఈ సంఘాలన్నింటికి సహకార శిక్షణ పొందిన వారే మేనేజర్లుగా నియోగించబడ్డారు. మిగతా 72 సంఘాలకు సెంట్రల్ బ్యాంకుల సూపర్వైజర్లు మేనేజర్లుగా వున్నారు. గత అక్టోబర్ నెలాఖరుకు ఈ 88 సంఘాల సభ్యత్వం 33,444 నుండి 63,122 కు, వాటాధనం రు. 5.83 లక్షల నుండి రు. 15.02 లక్షలకు పెరిగింది. వ్యవసాయానికి కావలసిన స్వల్పకాలిక, మధ్యకాలిక, పరపతి అవసరాల గరిష్ఠ ప్రమాణాలను యే సంఘాని కా సంఘానికే నిర్ణయించారు. దీని అంతర్యం 100 కి 10 మొదలు 25 వంతుల వరకు పరపతి అవసరాలను తీర్చవలసిరావడమే. విశాఖ జిల్లాకు అక్టోబర్ నెలాఖరుకు నిర్ణయింప బడిన రు. 34 లక్షల గరిష్ఠ ప్రమాణంలోను యిప్పటికి రు. 10.24 లక్షలు దాటింది. నల్లగొండ గోదావరి కర్నూలు జిల్లాలు మూడింట రెండు వంతులు, ఒక వంతు అందుతున్నాయి. పరపతిని ప్రయోజన కరంగా మార్కెటింగ్‌తో సంఘటిత పరచడానికి నేలూరు విశాల సహకార సంఘాలు సహకార సంఘాల నిర్మాణం జరగాలి. మూడవ మెట్టు ప్రతి వ్యాపార కేంద్రంలోను మార్కెటింగ్ సంఘాల స్థాపన, పంట పండించినంతమాత్రాన సరిపోదు. ఆ పంట ఉత్పత్తిదారునకు లాభపాటిగా అమ్ముడుపోయినప్పుడే ఉత్పత్తికి చేసిన సహాయం రాణిస్తుంది. అందుచేత, ప్రతి మార్కెటింగ్ బేదా వ్యాపార కేంద్రంలో ఒక్కొక్క గోడౌనును స్వంతంగా గాని, అద్దెకు గాని సంపాదించి ఆ గోడౌనులో సభ్యుని తాలూకు పంటను నిలువచేసి, ధర లాభపాటిగా వున్నప్పుడు అమ్మిపెట్టడానికి ఈ మార్కెటింగ్ సంఘం కృషి చేస్తుంది. వ్యాపారంలో రైతుకు తన పంట లాభపాటి ఏ విధానానికి పెక్కు సాధనాలున్నప్పుడే అతని శ్రమకు ఫలితం దక్కుతుంది. ఎక్కడెక్కడ ధరలు యే విధంగా వున్నది, ఎక్కడ అమ్మితే లాభించేది కనగొని అక్కడికి సరుకును యెలా రవాణా చేసుకునేది తెలిసి వుండాలి. అంతేకాక, పండిన పంటను వెనువెంటనే అమ్మజాపితే అంతగా లాభించకపోవచ్చును. కాబట్టి, ధర లాభపాటిగా వుండేవరకు పంటను నిలవచేసుకోవడం ఉత్తమం. పండిన పంటను పండినట్టుగానే అమ్మే దానికన్నా దాని స్వభావాన్ని పరిశ్రమకంగా మార్చి వాడకానికి తయారుచేస్తే (ప్రాసెసింగ్) యింతకన్నా లాభించవచ్చు. ధాన్యం బియ్యంగాను, ప్రత్తి నూలుగాను, నూనెగింజలను నూనెగాను, చెరకును బెల్లంగాను మార్చి నిల్కయిస్తే రైతుకు అధికతర లాభం రావడానికి అవకాశం ఎక్కువుంది. అనగా, పండించేవారికి వస్తు ఉపయోగానికి సంబంధించిన దేశ, కాల, ప్రాంతీయ పరిచయ జ్ఞానం పూర్తిగా వుండాలి. కాబట్టి సహకారా